Whatsapp No: 9440662699
www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv
RNI No. APTEL 2015/ 66622




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 2 సంచిక 35, పేజీలు 8 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 22- ఆదివారం 28, మే 2017



- పిట్టల్లా రాలుతున్న జనం
- అగ్నిగుండంగా రాజధాని ప్రాంతం
- మూగజీవులు విలవిల
- మరో నాలుగు రోజులు అసాధారణ ఉష్ణోగ్రతలు
- పగటి పూట బయటకు రావొద్దు : విపత్తుల నివారణ శాఖ హెచ్చరిక

# భానుడి భగభగ

**రా.వా.ప్రతినిధి-నందిగామ :** రాష్ట్రాన్ని మరీముఖ్యంగా రాజధాని ప్రాంతాన్ని ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఏసీలు, కూలర్లు ఉంటే తప్ప నిద్రపోలేని పరిస్థితి. విద్యుత్‌లోడ్ ఎక్కువవుతుండటంతో ఎక్కడికక్కడ విద్యుత్‌లైన్లు ట్రిప్ అయ్యి కరెంటు పోయి పిల్లలు, వృద్ధులతో సహా అందరూ నానా అగచాట్లు పడుతున్నారు. కొంతమందైతే ఎండను తట్టుకోవడానికి షాపింగ్ మాల్స్‌లోనూ, ఏసీ థియేటర్లలోనూ కాలక్షేపం చేస్తున్నారు. ఉదయం లేవగానే ఉక్కబోత, బయటికి కాలుపెట్టాలంటే భయం.. రెక్కాడితేగాని డొక్కాడని పేద ప్రజలు, ఆఫీసులకు, వ్యాపారాలకు తప్పనిసరై వెళ్లటం తప్ప మిగిలిన వారెవ్వరూ రోడ్డుమీదకు రాని పరిస్థితి. పెళ్లిళ్లకు తప్పనిసరై వెళ్లటం తప్ప ఇష్టంగా వెళ్లేవాళ్లు చాలా తక్కువ. తోపుడు బండ్ల వ్యాపారులు చిరువ్యాపారుల పరిస్థితి మహాదారుణంగా మారింది. ఎవరి మొహాలు చూసినా ఏదో అలజడి, అలసట కనిపిస్తోంది. మరికొద్ది రోజుల పాటు వాతావరణం ఇది మాదిరిగా ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు మరింత బెంబేలెత్తుతున్నారు భానుడి ప్రతాపానికి భూగర్భ జలాలు సైతం అడుగంటి పోతున్నాయి. పశు పక్షాదులు అల్లాడుతున్నాయి. ఎప్పుడు రుతుపవనాలు రాష్ట్రానికి వస్తాయో, మరెప్పుడు వర్షాలు పడతాయో అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు.ఒంగోలు, కావలి, గుంటూరు, విజయవాడలలో దాదాపు 50 డిగ్రీల ఎండ.

**అభివృద్ధి పేరుతో చెట్లను నరకడం, పంటభూములను ఎడారిగా మార్చడంతో రాజధాని ప్రాంతంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. రెండేళ్ల క్రితం వరకు ఇక్కడ రోహిణికార్తెలో కూడా 40 డిగ్రీలు దాటేది కాదు..**



వారం రోజుల్లోనే ఎండలు, వడగాలులకు తాళలేక రాష్ట్రంలో 200 మంది చనిపోయారంటే తీవ్రత ఎంత భయంకరంగా ఉందో తెలుస్తోంది. అభివృద్ధి పేరుతో చెట్లను నరకడం, పంటభూములను ఎడారిగా మార్చడంతో రాజధాని ప్రాంతంలో ఉష్ణోగ్రతలు

- మిగతా 2 లో




## మీలో ఎవరు కోటీశ్వరుడికి చిరంజీవి గుడ్‌బై?

**హైదరాబాద్:** స్టార్ మాటీవీలో ప్రసారమవుతున్న మీలో ఎవరు కోటీశ్వరుడు కార్యక్రమాన్ని మొదటి 3 సీజన్లను నాగార్జున విజయవంతంగా నడిపించారు. నాల్గవ సీజన్‌లో మా యాజమాన్యం చిరంజీవిని తీసుకున్నారు. ఆయనకంటూ ప్రత్యేకమైన బాడీ లాగ్వేజ్ ఉండటంతో ఎంత ఈ ప్రోగ్రాంలో ఒదిగి పోవాలన్నా ఎక్కడో కాస్త తేడా వస్తోంది. దీంతో టీఆర్పీ రేటింగ్స్ పడిపోయాయి. ఎంతగా ప్రయత్నించినప్పటికీ దీన్నుండి బయటపడలేక పోతుండటంతో చిరంజీవితో ఈ కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని మా యాజమాన్యం భావిస్తోంది. ఇదే సమయంలో చిరంజీవి 151 సినిమా ఉయ్యాలవారి నరసింహ ప్రారంభం కానుండటంతో ఈ ప్రోగ్రాం నుంచి చిరంజీవి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. వచ్చే సెప్టెంబరులో మొదలయ్యే ఐదో సీజన్‌లో మా టీవి యాజమాన్యం మళ్లీ నాగార్జుననే తీసుకోనున్నదని సమాచారం.




# అమరావతిలో పెట్టుబడుల కోసం వినూత్న ప్రచారం



**రావాప్రతినిధి, అమరావతి :** కొత్తరాజధాని అమరావతికి పెట్టుబడులు పెట్టాలని సింగపూర్, మలేషియా, బ్యాంకాక్‌ల్లో వినూత్న ప్రచారం జరిపామని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్,అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు తెలిపారు. ఇందుకోసం సింగపూర్ లైయన్, మెలినా బేసేండ్స్, యూనివర్స్ వరల్డ్, మలేషియాలోని కౌలాలంపూర్ మురుగన్‌స్వామి, బ్యాంకాక్‌లోని గోల్డెన్ బుద్ధుడు వద్ద అమరావతిలో పెట్టుబడులు పెట్టాలన్న బ్యానర్లతో నిలబడ్డామని దీనిపై విదేశీయుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. చారిత్రాత్మక అమరావతిని దర్శించి, పెట్టుబడులకు ముందుకు రావాలని విదేశీయులను కోరుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నిర్మాణానికి అహరహం కృషి చేస్తున్నారనీ, ఆయనకు సహకరించే ఉద్దేశ్యంతో 32 దేశాల్లో ప్రచారం చేస్తున్నామని

- మిగతా 2 లో

# జగన్‌పై చంద్రబాబు ఆగ్రహం



**చిత్తూరు:** ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు శనివారం చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రొంపిచర్ల గ్రామంలో జరిగిన బహిరంగసభలో విపక్ష నేత జగన్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక హెూదా కోసం తన పార్టీ ఎంపీలతో రాజీనామా చేయిస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి... తనపై ఉన్న ఆయా కేసుల నుంచి బయటపడేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సరెండర్ అయ్యారని విమర్శించారు. అలాగే తాను రాష్ట్రాభివృద్ధికోసమే ప్రత్యేక హెూదా విషయంపై రాజీపడ్డానని, ప్యాకేజీకి అంగీకరించానే తప్ప వేరే ఉద్దేశం లేదన్నారు.



# రాజధాని వార్తలు

కలం

## సైబర్ సెక్యూరిటీపై ఇప్పుడు చెప్పండి..

ప్రజలంతా ఎంతో వెనుకబడ్డారని ప్రధాని మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఎంతో వ్యధ..అందుకే నగదురహిత లావాదేవీలు జరపాలని, పేపర్‌రహిత పాలన జరగాలని, స్మార్ట్‌ఫోన్లు ఉంటే చాలంటూ భావోద్వేగంగా ప్రసంగిస్తారు. మనం అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవాలంటే తప్పకుండా పేటీయం కార్డులు వాడాల్సిందే అని చావగొడతారు. అన్నింటికీ ల్యాబ్‌ట్యాప్, ట్యాబ్లెట్ మాత్రమే వాడాలంటారు. అది వాడిన వారికి ఇబ్బడిముబ్బడిగా బహుమతులు కూడా ప్రకటించేశారు మన ప్రధాని.. ఆ డబ్బు ఆయనది కాదుకదా..అందుకే అంత అత్యుత్సాహం ..

బహుశ మొన్న జరిగిన సైబర్ నేరంతో ఇప్పటికైనా వాళ్లిద్దరు కళ్లు తెరచుకుంటే ప్రజలు తమ కష్టార్జితాన్ని అనుభవించగలుగుతారు.. లేకుంటే ఎంతటి నష్టం వాటిల్లి ఎన్నిదేశాలు, ఎన్నికోట్ల మంది నష్టపోవాల్సి ఉంటుందో ఊహకందదు.

ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లోని లక్షలాది కంప్యూటర్లు మాత్రం హ్యాక్ అయ్యాయి. వాటిల్లోని విలువైన సమాచారాన్ని దుండగులు తమ గుప్పిట బంధించారు.వెనక్కి ఇవ్వాలంటే 300 డాలర్ల చొప్పున చెల్లించాలంటూ డిమాండ్ చేశారు.ఆ మొత్తాన్నీ బిట్ కాయిన్ల రూపంలో తమకు చేర్చాలంటూ చిరునామాలు కూడా ఇచ్చారు.వారడిగినట్టే ఇప్పటికి దాదాపు 50,000 డాలర్లమేర చెల్లింపులు కూడా అయ్యాయని చెబుతున్నారు.ఈ సంక్షోభం పర్యవసానాలు సామాన్యంగా లేవు.ప్రపంచ దేశాల్లో అనేకకోట్ల మౌలిక సదుపాయాలన్నీ మూలనడద్దాయి.బ్రిటన్‌లో జాతీయ ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలింది.శస్త్ర చికిత్సలు నిలిచిపోయాయి. వివిధ రకాల వ్యాధులకు చికిత్స పొందుతున్నవారికీ, ఇప్పటికే శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్నవారికీ ఏం మందులివ్వాలో,ఎలాంటి సలహాలివ్వాలో తెలియక వైద్యులు తలలు పట్టుకున్నారు.ఆస్పత్రుల్లో ఉన్నవారి పరిస్థితి ఇదైతే కొత్తగా వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి తిప్పి పంపేశారు. ఇదంతా పేపర్ రహిత పాలనకు పరాకాష్ట....జర్మనీలో రైల్వే వ్యవస్థ,వైమానిక వ్యవస్థ దెబ్బతిన్నాయి.మన దేశంతోపాటు అమెరికా,జపాన్, ఇటలీ, స్పెయిన్,ఫ్రాన్స్,రష్యా,స్వీడన్,చైనా,ఈజిప్టు తదితర దేశాల్లో అనేకానేక సమస్యలు తలెత్తాయి.ఐటీ, టెలికమ్యూనికేషన్లు,విద్యుత్, గ్యాస్ తదితర రంగాలు అస్తవ్యస్థమయ్యాయి.

వాస్తవానికి కంప్యూటర్లను 1989 నుంచి హ్యాక్ చేస్తూనే ఉన్నారు. ర్యాన్‌సమ్ వేర్ కంప్యూటర్‌లలో ఉండే మొత్తం సమాచారాన్ని ఎన్‌క్రిప్ట్ చేసి నిరుపయోగంగా మారుస్తోంది. ఏళ్ల తరబడి శ్రమకోర్చి ఫోటోలు, వీడియోలు, ఇతర రూపాల్లో సేకరించి పెట్టుకున్న విలువైన సమాచారం ఒక్క దెబ్బతో మటాష్... వ్యక్తుల బ్యాంక్ ఖాతాలు, ఇతర వ్యక్తిగత అంశాలు దుండగుల పాలబడితే ప్రజావ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. ఆంధ్రప్రదేశ్ సచివాలయం, పోలీసులు వ్యవస్థ కూడా హ్యాకింగ్ బారిన పడిందని వార్తలు అందాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కట్టుదిట్టమైన సైబర్ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తానంటుందా ? లేదంటే కళ్లు తెరచి ఎలక్ట్రానిక్ పరికరాలపై వల్లమాలిన వ్యామోహాన్నిన్న విడిచి పెడుతుందా ?

# పౌరులు–చట్టాలు

## Law-Citizen



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
కన్సల్టింగ్ ఎడిటర్, హైకోర్టు న్యాయవాది
98495 68901/83309 68901
katuruRavindraTrivikram@gmail.com



12 **కారణాత్మక విభజన :** 14 వ అధికరణాన్ని సవ్యంగా వినియోగించుకొనేందుకు సమానులు – అసమానుల తారతమ్యాలను స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. అలా చేసినపుడు చట్ట నిర్మాతలు, వేర్వేరు తరగతుల వారిని వేర్వేరుగా పరిగణించే వీలుంటుంది. అంటే

కొన్ని రకాల ఆస్తులను పన్ను నుండి మినహాయించటం ఉదా :- సేవా సంస్థలు (charities), లైబ్రరీలు వగైరాలు.

వేర్వేరు వృత్తి, వ్యాపారుల మీద ప్రత్యేక పన్నుల విధింపు వ్యక్తిగత ఆస్తులు, విభిన్న రకాల మీద ట్యాక్సుల విధింపు

14 అధికరణని విచక్షణాయుత చట్టాలకు వ్యతిరేకం తప్ప కారణాత్మక విభజన పొందిన వాటిపైకాదు. కోర్టులు చట్టాల్లోని కొంత వెసులు బాటును విచక్షణ పట్ల చూపుతాయి. ఇది వ్యక్తులు, వస్తువులు, వ్యవహారాలకు సంబంధించింది.

వర్గీకరణ ఈ క్రింది వాటిపై ఆధారపడి ఉండొచ్చు

(ఎ) వ్యాపార, భౌగోళిక,సరిహద్దుల తేడాలు

(బి) సమయ వ్యత్యాసం

(సి) వ్యక్తుల నైజం,

(డి) చట్టము యొక్క లక్ష్యము

**చెల్లుబాటు అయ్యే వర్గీకరణ పరీక్షలు :** వర్గీకరణ కారణ సహితంగా (reasonable), హేతుబద్ధంగా ఉండాలి. దిగువ పరీక్షల్లో నెగ్గాలి.

మొదటిది – ఏ వర్గీకరణ అయినా వ్యక్తులు, వస్తువులు, వ్యవహారాలకు సంబంధించిన తేడాలను చూపుతు వీటిలో కొన్ని ఇతర విషయాలకు భిన్నంగా ఉండాలి.

రెండవది – సదరు వర్గీకరణ లక్ష్యానికి హేతు బద్ధమైన సంబంధం కలిగి, చట్టం ద్వారా పొందగలిగి ఉండాలి. వర్గీకరణ మూలానికి,లక్ష్యానికి మద్య సంబంధం ఉండాలి. వర్గీకరణ లక్ష్యం న్యాయబద్ధంగా ఉండాలి. వర్గీకరణ అత్యున్నత ఉత్తమ విశ్వాసం (good faith) తో ఉండాలి.

వర్గీకరణలో శాస్త్రీయత, హేతుబద్ధత, లక్ష్యానికి సూటిగా సంబంధం కలిగి, సాధించకలిగే అవకాశాలు ఉన్నా 14 వ అధికరణానికి (చట్టం ముందు సమానత్వం) హాని కల్గిస్తున్న పక్షంలో దానిని అనుమతించటం కుదరదు. అలాంటి పరిస్థితుల్లో లక్ష్యాన్ని తొలగించాలి. ఎందుకంటే,ప్రయత్నాలన్నీ లక్ష్యాన్ని సాధించడానికే కదా?

దీనికి సంబంధించిన కేసు 1973 నాటి (Sc 500) – నాగపూర్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు విఠల్‌రావ్ . 1958 నాటి (Sc 538) రామకృష్ణ దాల్మియా..... జస్టిస్ టెండుల్కర్ కేసులో సుప్రీంకోర్టు వివిధ తీర్పులకు పరిశీలించి,అనుమతించదగిన వర్గీకరణలో దిగువ నియమాలు రూపొందించింది.

(ఎ)ఒక చట్టం రాజ్యాంగ బద్ధంగా, కొన్ని పరిస్థితులను బట్టి లేదా ప్రత్యేక కారణాల వలన ఒకే ఒక వ్యక్తికి వర్తించవచ్చు. ఇతరులకు వర్తించకపోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో ఆ వ్యక్తిని ఒక వర్గంగా పరిగణించవచ్చు.

(బి)చట్టనిర్మాతలు హాని స్థాయిని గుర్తించి, అవసరం ఎంతో స్పష్టంగా ఉన్న కేసులో నిబంధనలు విధించవచ్చు.

(సి)చట్ట నిర్మాతలు ప్రజల అవసరాలను సరిగా గుర్తించి, గ్రహించి, తమ అనుభవాల సహాయంతో చట్టాలకు చేస్తారని భావించవలసి ఉంది.

(డి)చట్టాలు రాజ్యాంగ బద్ధంగా చేయబడినట్లు భావించాలి. అలా చేయలేదనే వారు ఆ విషయాన్ని రుజువు చేయాల్సి ఉంటుంది. 14 అధికరణంలోని హక్కును తనకి వర్తించకుండా, ఒకే పరిస్థితి గల ఇతరులకు భిన్నంగా తనతో వ్యవహరించినట్లు రుజువు చేయాల్సి ఉంటుంది.

(సశేషం)

# భానుడి భగభగ

(మొదటిపేజీ తరువాయి)

గణనీయంగా పెరిగాయి. రెండేళ్ల క్రితం వరకు ఇక్కడ రోహిణికార్తెలో కూడా 40 డిగ్రీలు దాటేది కాదు.. ఏ చెట్టు కింద కూర్చున్నా చల్లగానే ఉండేది. పెరిగిన ఉష్ణోగ్రతలకు పిల్లలు, వృద్ధులు తాళలేకపోతున్నారు. అమరావతి ప్రాంతంలో ఎండతీవ్రతలపై ఇస్రో శాస్త్రవేత్తలు స్పందించాల్సి వచ్చిందంటే పరిస్థితులు ఎంత తీవ్రంగా మారాయో అర్థం చేసుకోవచ్చు.

గ్రామాల్లో ఒక్క బోరులో కూడా నీళ్లు రావడం లేదు. ఇక బావులైతే ఎప్పుడో ఎండిపోయాయి. చెరువులు ఎడారుల్లా కనిపిస్తున్నాయి. తాగేందుకు కూడా గుక్కెడు నీళ్లు దొరకని పరిస్థితి. కరువును ఆసరాగా చేసుకుని నీటి మాఫియా రాజ్యమేలుతోంది. . పదేళ్లలో ఎన్నడూ లేనంత దిగువకు నీటి మట్టాలు పడిపోయాయి. నాగార్జున సాగర్ పరిస్థితి మరీ దారుణం.

**ప్రతి మనిషి ఒక్కరోజుకు పీల్చుకునే ఆక్సిజన్ 3 ఆక్సిజన్ సిలిండర్లుకు సమానం**

**ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ ధర రూ॥ 700/- అయితే**

**3 సిలిండర్లకు రూ.2100/- అవుతుంది. అంటే**

**ప్రతి సంవత్సరం ఆక్సిజన్ కొంటే ఒక్కో మనిషి**

**రూ.7,66,000/- ఖర్చు అవుతుంది.**



**ఒక మనిషి యొక్క సగటు**

**వయస్సు 65 సం॥ లు అనుకుంటే**

**ఆక్సిజన్ కొనడానికి దాదాపుగా**

**రూ.5 కోట్లు కావాలి.**

**కాని అంత విలువ చేసే ఆక్సిజన్‌ను మనం చెట్ల నుండి**

**ఉచితంగా పొందుతున్నాము.**

**కాబట్టి ఈ రోజే ఒక మొక్కను నాటండి.**

## అమరావతిలో పెట్టుబడుల కోసం

# వినూత్న ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

వీరాంజనేయులు తెలిపారు. ప్రసిద్ధిగాంచిన సింగపూర్ లైయన్,మెలినా బేసేండ్స్, యూనివర్స వరల్డ్‌లో, మలేషియాలో కౌలంలాపుహార్ మురుగన్ స్వామి (ప్రపంచంలో పెద్దది), బ్యాంకాక్‌లో గల గోల్డెన్ బుద్ధుడు ( బంగారు బుద్ధుడు) వద్ద విస్తృత ప్రచారం, బ్యానర్లతో చేశామన్నారు. సఫారి వరల్డ్ వద్ద థాయ్ చిపాంజీలు బ్యానర్లను పట్టుకొని నిలబడటం వేల మంది ఆసక్తిగా తిలకించారన్నారు. కోరల్ ఐలాండ్‌లోని సముద్రంలో 20 అడుగుల లోతులోకి బ్యానర్లను ప్రదర్శించామన్నారు. ఈ కార్యక్రమంలో జాస్తి వీరాంజనేయులు. అమరశేషేంద్ర, సుబ్బయ్య, శ్రీనివాసరావు, దినకర్, జయశ్రీలు పాల్గొన్నారన్నారు.







# వేసవిలో తాగునీరు, విద్యుత్‌కు లోటు లేదు

## దేవినేని ఉమా

**రా.వా.ప్రతినిధి–మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :** జిల్లాలో ఈ వేసవిలో త్రాగునీరు, విద్యుత్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. అవసరమైన చోట శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. బ్యారేజ్ మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే త్రాగునీటికి నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఈ లోపుగా కాలువల మరమ్మత్తు పనులు పూర్తి చేసి సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలోజిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్దానంలో నిలిపేలా విద్యాశాఖాధికారులు ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు వేతనాలకు 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఈ ఏడాది ఫలితాలలో రాష్ట్రంలో 9వ స్దానం రావడం పట్ల నిరుత్సాహపరిచిందన్నారు. ఇప్పటి నుండి ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ డిఇఓలు, ఎంఇఓలతో సమవేశం నిర్వహించి మొదటి స్దానానికి కృషి చేయాలని మంత్రి కోరారు. దీపం గ్యాస్ కనెక్షన్‌ను జూన్ 2వ తేది నాటికి నూరు శాతం ప్రతి లబ్దిదారునికి అందించాలని, పొగరహిత, కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పెండింగ్ కనెక్షన్లను గ్రౌండింగ్ నిర్వహించాలని కోరారు. సామాన్యునికి ముఖ్యంగా పేదవానికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలోని అన్ని రీచ్‌లను తెరిచేందుకు గనులు, భూగర్భ జలాలు, రెవెన్యూ అధికారులు సవన్వయంతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. శాసన మండలి సభ్యులు బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ మచిలీపట్నం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఎక్కువ మంది డాక్టర్లను నియమించాలని, ముఖ్యంగా గైనకాలజిస్టులను నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను వెంటనే నియమించి తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

# ప్రభుత్వ చలివేంద్రం ప్రారంభం

**రా.వా. ప్రతినిధి –తుళ్లూరు :** తుళ్లూరు మండలం రాయపూడి గ్రామములో సీఆర్‌డీఏ ఆఫీసు వద్ద ప్రభుత్వ చలివేంద్రం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజవాడ.నరేంద్రబాబు దీన్ని ప్రారంభించారు.తుళ్లూరు ఎంపీపీ వడ్లమాడి పద్మలత మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ చలివేంద్రాలు అన్ని గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. ఎండల తీవ్రతలను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ బారిన పడకుండా పిల్లలు, పెద్దలు వేడి నుంచి కాపాడుటకు,రాయపూడి ఆరోగ్య ఉపకేంద్రం (ఓఆర్‌ఎస్) ప్యాకెట్లను మంచినీటి చలివేంద్రంలో ఉంచామన్నారు. పంజాసెంటర్ పంచాయితీ



ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆఫీసులో కూడా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు తహశీల్దార్ అన్నే సుధీర్‌బాబు రాయపూడి వీఆర్వో, వీఆర్‌ఏ,గ్రామ



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జెడ్పీసీ నరేంద్ర బాబు, పక్కన ఎంపీపీ పద్మలత, ఎంఆర్వో సుధీర్‌బాబు

సర్పంచ్ రెంటపల్లి నాగమణెమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆషా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 25న విజయవాడలో అమిత్‌షా సభ

రఘురామ్



**రా.వా.ప్రతినిధి (విజయవాడ) :** రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు ఈ నెల 25న అమిత్‌షా విజయవాడలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని నేషనల్ కో కన్వీనర్ పురిఘాల. రఘురామ్ తెలిపారు. రాబోయే ఎన్నికలలో సొంతగా పోటీచేయాల్సిన అవసరముందని పలువురు కార్యకర్తలు ఆకాంక్షించారు. ప్రతి పోలింగ్ బూత్ నుండి భారీగా జనసమీకరణ చేస్తున్నామన్నారు. మోడీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపే బీజేపీని గద్దెనెక్కిచేందుకు కార్యకర్తలంతా శ్రమించాలని రఘురాం కోరారు.

## తొమ్మిది జిల్లాల్లో విపత్తులను గుర్తించే టవర్లు

### 48 గంటల ముందే సమాచారం

**కోడూరు :** ప్రకృతి వైపరీత్యాల రాకను 48 గంటల ముందే గుర్తించే సమాచారం ఇచ్చే టవర్లను తొమ్మిది జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. 77 తహసీల్దార్ కార్యాలయాల ప్రాంగణాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకృతి వైపరీత్యాల నివారణ సంస్థ డిప్యూటీ ఇంజినీర్ సీహెచ్ విజయ చెప్పారు. కృష్ణా జిల్లాలోని కోడూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. సముద్రతీరం వెంబడి ఉన్న 77 మండల కేంద్రాల్లో ఎల్ అండ్ టి సంస్థ వీటి నిర్మాణాన్ని చేపడుతుందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించే 48 గంటల ముందు టవర్‌పై అమర్చిన సైరన్ మోగుతుందని తెలిపారు. దీని ఆధారంగా అధికారులు స్పందించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారన్నారు. సముద్రంలోకి వేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తంగా చేస్తారని, అప్పటికే వెళ్లిన వారిని వెనక్కి రప్పిస్తారని చెప్పారు. కోడూరు తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఒక టవర్‌ను నిర్మిస్తుండగా, హంసలదీవి శివారు పాలకాయతిప్ప వద్ద మరోటి ఏర్పాటు చేస్తుందన్నారు.

## 21న క్యాండిల్ లైట్ డే

**మధురానగర్ :** హెచ్‌ఐవీతో మృతిచెందిన వారి స్మృత్యార్థం ఈనెల 21న నిర్వహించనున్న క్యాండిల్ లైట్‌డే కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనేలా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని హెచ్‌ఐవీ ఎయిడ్స్ నియంత్రణ మండలి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కిరణ్ పందిటి పేర్కొన్నారు. ఏపీ శాక్స్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బందితో ముత్యాలంపాడులో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మే నెల మూడో ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా హెచ్‌ఐవీతో చనిపోయిన వారి స్మృత్యర్థం వారికి నివాళలర్పించడంతో పాటు అవగాహన కల్పించేందుకుగానూ క్యాండిల్ లైట్‌డేగా చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా క్యాండిల్ లైట్ డేకు ఒక నివాదం ఉంటుందని, ఈఏడాది కలిసి ఎయిడ్స్‌ను అంతమొందిద్దావ అనే నివాదంతో ముందుకు వెళతామని చెప్పారు. 21న సాయంత్రం 5.30 గంటలకు పద్మావతి ఘాట్ నుంచి కొవ్వొత్తుల ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. జిల్లాల్లోని ఏపీ శాక్స్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొంటారని చెప్పారు. స్వాతి స్వచ్ఛంద సంస్థ నుంచి సంధ్య, వాసవ్య మహిళా మండలి నుంచి తోటకూర దనుంజయరావు, కె.శ్రీనివాసరావు, విహాన్, రైడ్స్ తదితర స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే జేఈఈ అడ్వాన్సుడ్

**హైదరాబాద్ :** ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ అడ్వాన్సుడ్ ఆదివారం జరగనుంది. దేశవ్యాప్తంగా 1.70 లక్షల మంది హాజరుకానున్నారు. ఏపీ, తెలంగాణ నుంచి 31.695 మంది అర్హత సాధించినా వారిలో కొందరు దరఖాస్తు చేయలేదు. తెలంగాణలో హైదరాబాద్, వరంగల్ మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆంధ్రప్రదేశ్ విశాఖ, విజయవాడ, గుంటూరు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి,అనంతపురంలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉ.9 నుంచి మ.12 గంటల వరకు పేపర్–1, మ.2–5 గంటలమధ్య పేరప్–2 పరీక్ష జరుగుతుంది. ఉంగరాలు, బ్రాస్‌లెట్, చెవి దిద్దులు ధరించినా, పెద్ద గుండీలున్న దుస్తులువేసుకున్నా పరీక్షకు అనుమతి ంచబోమని ఐఐటీ మద్రాస్ పేర్కొంది.

# విశాఖలో హోటళ్లు హౌస్‌ఫుల్

**విశాఖపట్నం :** టీడీపీ తలపెట్టిన మహానాడుతో విశాఖపట్టణంలోని హోటళ్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.ఈ నెల 27 నుంచి 29 వరకు మహానాడుకు తరలిరానున్న నాయకుల కోసం ప్రముఖ స్టార్ హోటళ్లలోని గదులన్నింటినీ ఇప్పటికే బుక్ చేశారు. దీంతో నగరానికి వచ్చే పర్యాటకులు, వ్యాపారవేత్తలు, పెళ్లి బృందాలకు హోటళ్లు దొరకడం గగనంగా మారింది. మహానాడుకు 30 వేలమంది హాజరుకానున్నట్టు టీడీపీ నేతలు చెబుతున్నారు. నగరంలో 22 స్టార్ హోటళ్లు, 250 చిన్న హోటళ్లు, లాడ్జీలు ఉన్నాయి. టీడీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పొలిట్ బ్యూరో సభ్యుల కోసం ఇప్పటికే స్టార్ హెూటళ్లలో 550 సూట్‌లు, గదులు బుక్ చేశారు. ఆ తర్వాతి స్థాయి నాయకులకు మరికొన్ని హెూటళ్లలో గదులు రిజర్వ్ చేశారు. వారి అనుచరుల కోసం లాడ్జీలలో గదులను బుక్ చేశారు. ఇక కార్యకర్తల కోసం కళాశాలలు, రెసిడెన్షియల్ కాలేజీలు, కల్యాణ మండపాలను తీసుకున్నారు. ఇలా కనిపించిన మొత్తం అన్నింటినీ ముందస్తుగానే బుక్ చేసి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే నాయకుల కోసం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల హాస్టళ్లను కేటాయిస్తున్నట్టు మంత్రి గంటా పేర్కొన్నారు. అయితే నగరానికి వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండానే తమకు కొన్ని గదులు కేటాయించాలని హోటళ్లను కోరినట్టు మంత్రి తెలిపారు. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. హోటళ్లలో గదులు లేకపోవడంతో పర్యాటకులు,పెళ్లిళ్లవారు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

## సచివాలయ ఉద్యోగులకు శుభవార్త..

**రావా ప్రతినిధి, వెలగపూడి :** ఏపీ సచివాలయ ఉద్యోగులకు శుభవార్త. హైదరాబాద్ నుంచి అమరావతికి వెళ్లిన ఉద్యోగులకు ఐదు రోజుల పనిదినాలను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. సచివాలయ సంఘం వినతి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధి ంచిన ఫైల్ పై సీఎం చంద్రబాబునాయుడు సంతకం చేశారు. దీనిపై త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నాయి.

# ఉత్తరాఖండ్‌లో హెల్ప్‌లైన్ నంబర్లు

**డెహ్రాడూన్:** విష్ణుప్రయాగ సమీపంలో కొండచరియలు విరిగిపడన ఘటనలో ఛార్‌దామ్ యాత్రికుల క్షేమసమాచారం తెలుసుకునేందుకు హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసింది ఉత్తరాఖండ్ ప్రభుత్వం. విష్ణుప్రయాగలో చిక్కుకున్న వారి వివరాలకు 0135–2559898, 2552626, 2552627, 2552628, 1364 నంబర్లను సంప్రదించాలని అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలంలో సహాయకచర్యలు చేపట్టామని విపత్తు నిర్వహణ కార్యదర్శి తెలిపారు. 200 నుంచి 250 మంది యాత్రికులను శిబిరానికి తరలించినట్లు చెప్పారు. ప్రస్తుతం బద్రీనాథ్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు.

ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా విష్ణుప్రయాగ సమీపాన రిషికేశ్–బద్రీనాథ్ జాతీయరహదారిపై శుక్రవారం కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. దీంతో వేల సంఖ్యలో చార్‌ధామ్ యాత్రికులు చిక్కుకుపోయారు. జోషిమఠ్, కర్ణప్రయాగ, పీపల్‌కోఠి, గోవింద్‌ఘాట్, బద్రీనాథ్ ప్రాంతాల్లో చిక్కుకున్న 1000–1500 మంది యాత్రికులకు అన్ని సదుపాయాలను కల్గిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శనివారం మధ్యాహ్నానికి రాకపోకలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

సమ్మర్ కోచింగ్
రాజధాని వార్తలు
రాయపూడి,పరిసర ప్రాంత గ్రామస్థులకు శుభవార్త
10వ తరగతి ఆపై చదివిన విద్యార్థులకు
అతి తక్కువ ఖర్చుతో MS office,DTP, ఇంగ్లీషు, తెలుగు నేర్పబడును.
94406 62699

# కొబ్బరి నీళ్ళు తాగండి!



ఎండలు ముదురుతున్నాయి. ఇక అస్తమాను దాహం వేస్తూ ఉంటుంది. నోరు పొడారిపోతుంటుంది. వేసవి తాపం ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ ఇబ్బందులేవీ లేకుండా ఉండాలంటే కొబ్బరినీళ్ళు తాగడం ప్రారంభించండి. దీనిని రోజూ తీసుకుంటే డీ హైడ్రేషన్ సమస్యే ఉండదు అధిక శ్రమ, చెమట కారణంగా కొంచెం అలసట అనిపించినా నిముషాల్లో శక్తిని ఇస్తుంది. కొబ్బరినీళ్ళల్లో చాలా పోషకాలు ఉన్నాయి. అవేమిటంటే....

- దాహం తీర్చుకునేందుకు ఇతర ద్రావణాన్నింటిని కంటే కొబ్బరినీళ్ళే అత్యుత్తమమైనవి. ఇందులో 95శాతం నీరే ఉంటుంది. మమూలు నీళ్ళు మాదిరిగానే శరీరానికి కావలసిన నీటి శాతాన్ని అందిస్తుంది.
- ఇందులో ఉండే కేలరీలూ తక్కువే. 240 గ్రాముల నీళ్ళల్లో 42 కేలరీలు మాత్రమే ఉంటాయి. షుగర్ ఎక్కువగా ఉండే కూల్ డ్రింకులు, ఇతర డ్రింకులతో పోలిస్తే ఇది చాలాచాలా ఆరోగ్యకరమైనది. కూల్‌డ్రింగ్‌ల కారణంగా బరువు పెరుగుతారు. పైగా ఇవి దాహాన్ని ఏ మాత్రం తీర్చువు. కొబ్బరినీళ్ళు అలా కాదు. దాహాన్ని తగ్గిస్తాయి. బరువు పెరగకుండా చూస్తాయి.
- మెదడు, నరాల వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి అవసరమైన పొటాషియం కొబ్బరినీళ్ళల్లో ఉంది. మనకు రోజువారీ కావలసిన 13 శాతం పొటాషియంను కొబ్బరినీళ్ళ ద్వారా అందుకోవచ్చు. తద్వారా వేసవి వేడి వల్ల మెదడు, నరాలు దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు.
- మన ఆహారంలో మనం తీసుకోవసిన మరో ముఖ్యమైన ఖనిజం మెగ్నీషియం. ప్రస్తుతం కేవలం 32 శాతం మంది మాత్రమే వారికి కావలసినంత మెగ్నీషియంను తీసుకుంటున్నారు. శరీరంలో మెగ్నీషియంను తగ్గితే శక్తి బాగా తగ్గిపోతుంది. అస్తమా, డయాబెటీస్, ఆస్టియోపోరోసిస్ లాంటి తీవ్రమైన అనారోగ్యాలకూ దారితీస్తుంది. ఇంత ముఖ్యమైన మెగ్నీషియం మనకు కొబ్బరినీళ్ళల్లో దొరకుతుంది. మనకు రోజువారీ కావలసిన 14 శాతం మెగ్నీషియంను ఇది అందిస్తుంది.
- మన శరీరానికి కావలసిన మరో అతిముఖ్యమైన ఖనిజం కాపర్‌ను కూడా కొబ్బరినీళ్ళు అందిస్తాయి. కాపర్ లోపిస్తే మెషీన్ ఆగిపోయినట్లుగానే మన శరీరంలోని భాగాలు, ఇతర జీవక్రియలు కూడా నిలిపోతాయి. మనకు నిత్యం కావలసిన 11 శాతం కాపర్‌ని ఈ కొబ్బరినీళ్ళు అందజేస్తాయి.
- కేన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకునే సైటోకినిన్స్ కుడా కొబ్బరినీళ్ళల్లో ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో వయస్సు పైబడి లక్షణాలనూ బయటకు కనిపించకుండా చేస్తాయి. కొబ్బరినీళ్ళు.
- కొబ్బరినీళ్ళల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగానే ఉన్నాయి. ఇవి మన శరీరం చెడు బాక్టీరియా బారిన పడకుండా చేస్తాయి. ఇన్ని రకాలుగా మేలు చేసే కొబ్బరినీళ్ళు అన్ని కాలాల్లోనూ తీసుకోవచ్చు. మిగతా కాలాలతో పోలిస్తే వేసవి కాలంలో ఇవి మనిషికి మరింత మేలు చేస్తాయి. అందుకే ఎండలు ముదరకముందే, ఆరోగ్యం పాడవకముందే, కొబ్బరినీళ్ళు తీసుకోవడం ప్రారంభించండి. డీహైడ్రేషన్ బారిన పడకుండా మిమ్మల్ని మీరు కాపాడుకోండి. అనారోగ్యం పాలయ్యాక ఆసుపత్రులకు డబ్బులు పోసేకంటే రోజూ ఒక కొబ్బరి బొండాం నీళ్ళు తాగడం అత్యుత్తమం అనే విషయాన్ని గ్రహించండి.

# గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోసం త్రిముఖ పోటీ

**రా.వా.ప్రతినిధి, గుంటూరు:** జిల్లా గ్రంథాలయ సంస్థకు ఛైర్మన్‌ను నియమించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు ఛైర్మన్ పదవి కోసం అందజేసిన పేర్లను వడపోత పట్టి ముగ్గురిని బరిలో ఉంచింది. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, సీనియర్ నాయకుడు సుఖవాసి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ చిట్టాబత్తిన చిట్టిబాబు, నరసరావుపేటకు చెందిన కొల్లి ఆంజనేయులులో ఒకరిని ఎంపిక చేయనుంది. దీనికి సంధించి రెండు, మూడు రోజుల్లో ఇంట రాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా నాయకులు, కార్యకర్తలు, ప్రజల అభిప్రాయాలను సెల్‌ఫోన్ల ద్వారా సేకరించనుంది. ఐవీఆర్‌ఎస్ సర్వేలో ఎవరికి ఎక్కువగా ఓట్లు వస్తే వారినే ఛైర్మన్‌గా ఎంపిక చేసి పాలకవర్గాన్ని ప్రకటిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లా గ్రంథాలయ సంస్థకు దీర్ఘ కాలంగా చిట్టా విజయభాస్కర్‌రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ గ్రంథాలయ సంస్థ పాలకవర్గాన్ని రద్దు చేయలేకపోయింది.

# అమలులోకి రానున్న జీఎస్టీ పన్నులు

| పన్ను మినహాయింపు | 5% | 12% | 18% | 28% |
|---|---|---|---|---|
| ఆహారపదార్థాలు | పంచదార,టీ, | నెయ్యి, వెన్న | హెయిర్ ఆయిల్,సబ్బులు, | కార్లు |
| పాలు,గుడ్లు | కాఫీ, | మొబైల్స్, | టూత్‌పేస్ట్‌లు, | సిమెంటు |
| పెరుగు, | నూనె | జీడిపప్పు, | క్యాపిటల్ గూడ్స్, | చూయింగ్ గమ్ |
| పన్నీర్, తేనె, | స్కిమ్డ్ పాలపొడి, | బాదంపప్పు | పారిశ్రామిక ఉత్పత్తులు, | కస్టర్డ్ పౌడర్ |
| తాజా | పాలు | సాస్‌లు, | చిప్స్ | పాన్‌మషాలా, |
| కూరగాయలు | ఫుడ్ ఫర్ బేబీస్ | పండ్ల రసాలు, | ఫ్లాక్స్, జామ్స్, | ఫెర్‌ఫ్యూమ్ |
| గోధుమపిండి,, | నిల్వ పాలు, | ప్యాకిడ్ కొబ్బరి, | సూప్స్, ఐస్‌క్రీం | షాంపులు |
| శెనగపిండి | పాకింగ్ పన్నీర్, | మంచినీరు, | టాయ్‌లెట్ నాప్కిన్స్ | మేకప్ |
| మైదా | న్యూస్‌ప్రింట్, | అగర్‌బత్తి | ఫేషియల్, | ఫైర్‌వర్క్స్ |
| వెజిటేబుల్ ఆయిల్ | గొడుగు,పిడిఎస్ | బయోగ్యాస్, | ఇనుము | మోటార్‌సైకిల్స్ |
| బెల్లం | కిరోసిన్ ఎల్.పి.జి | ఔషధాలు, | స్టీల్, పెన్నులు | హెయిర్ క్రీం |
| ఉప్పు, | చీపుర్లు | హైడ్రోజన్ పెరాక్సైడ్, | ఫ్లోరిన్, | హెయిర్ డైస్ |
| చేప పిల్లలు | పంచదార, సహజ | అయోడిన్ | క్లోరిన్, | ప్రిపేర్డ్ ఎక్స్‌ప్లోసివ్ |
| తమలపాకులు | గ్రాఫైట్, చాకో | | బ్రోమిన్ | |
| | సహజ | | ఆర్టిఫిషియల్ | |
| | కాల్షియం ఫాస్ఫేట్ | | వ్యాక్స్ | |
| | థోరియం ఆక్సలేట్ | | | |

# ఎండాకాలం .. మేకప్!

వేసవిలో ఆర్యోగాన్ని కాపాడుకోవడమే కష్టం. ఇక అందంపై దృష్టి పెట్టే అవకాశమెక్కడ?అయినా మేకప్‌లతో మెయిన్‌టెయిన్ చేసేవారూ ఉంటారు. ఇలాంటివాళ్ళు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిందే.అన్ని కాలాల మాదిరిగా సింపుల్ మేకప్‌తో సరిపెట్టేస్తామంటే సరిపోదు.ఎక్కువ సమయం నితిచి ఉండేలా,అందరినీ ఆకట్టుకునేలా మేకప్ చేసుకోవడమూ ఒక కళే.విపరీతమైన చెమట మేకప్‌ని తొందరగా చెదిరిపోయేలా చేస్తుంది.ఒండవేళలో మేకప్ బాగుండాలంటే ముందుగా చర్మం బాగా శుభ్రంగా ఉండాలి. సూర్య కిరణాల బారి నుంచి ముఖాన్ని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

ముఖ్యంగా కళ్ళపై శ్రద్ధ పెట్టాలి.ముఖానికైనా, కళ్ళకైనా మేకప్ అంటేచ లైట్‌గా కాకుండా బ్రైట్‌గా ఉండేలా చూసుకోవాలి.మేకప్ రంగులు కొంచెం ముదురువే ఎంచుకోవాలి.ఐలైనర్ అసలు ఉపయోగించకపోవడమే మంచిది.ఒకవేళ వేయాలనుకున్నా చాలా సింపుల్‌గా వేసుకోవాలి.కళ్ళు చూడగానే కాంతివంతంగా కనపడాలి.కళ్ళ కింద ఐషాడోను ఎంచుకోవాలి. కనుబొమ్మలకు సహజసిద్ధమైన రంగులు వాడడం ఉత్తమం.కన్నుబొమ్మలు తీర్చిదిద్దినట్లుగా కనిపించడానికి,ముందుగా,దట్టంగా కనిపించడానికి కూడా ఇప్పుడు మేకప్‌ను వాడుతున్నారు.వేసవిలో ఇలాంటి మేకప్‌కి దూరంగా ఉండడమే బెటర్. పెదవులకు వాడే లిప్‌స్టిక్ ఈ కాలంలో ఎరుపు రంగు అయితేనే బాగుంటుంది.బాగా కనపడుతుంది.క్రీమీ లిప్‌స్టిక్ అయితే మరింత బ్రైట్‌గా కనిపిస్తుంది.బుగ్గలు, దవడలకు సహజమైన మెరుపుని ఇచ్చే రంగులు,మేకప్‌ని వాడండి.ముఖానికి అంతటికీ వాడే పౌడర్లు,ఫౌండేషన్లు లైట్‌గా ఉండాలి.అప్పుడే ముఖం క్లీన్‌గా కనిపిస్తుంది. మెరుపును సంతరించుకుంటుంది.గోళ్ళ మీద శ్రద్ధ అవసరమే. నెయిల్ పాలిష్‌లు వేసేవాళ్ళు,గోళ్ళను షేప్ చేసేవాళ్ళు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే.ఆరంజ్,కోరల్ పింక్, లైట్ బ్లూ, గ్రీన్ కలర్స్ నెయిల్ పాలిష్‌కు బాగుంటాయి.కళ్ళు,పెదవులు, గోళ్ళు ఇలా అన్నింటీమీద శ్రద్ధ పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకుంటే మేకప్ కూడా ఎక్కువ అవసరం ఉండదు.సహజమైన అందానికి మేకప్ తోడైతే మరింత సుందరంగా కపిపిస్తారు.



# బందరు లడ్డూకు భౌగోళిక గుర్తింపు

బందరు అనగానే మనకు గుర్తు వచ్చేది లడ్డూ, బెల్లపు తొక్కుడు లడ్డూలూ.. 200 ఏళ్ల క్రితం నవాబుల కాలం నుంచి ఈ మిఠాయిలు ప్రసిద్ధి చెందాయి. మిఠాయిలకు పంచదారను కాకుండా బెల్లం వాడటం ఇక్కడి ప్రత్యేకత పంచదారకంటే బెల్లం ఆరోగ్యపరంగా మంచిదని ఆయుర్వేదశాస్త్రం చెబుతుంది. రాజస్థాన్ బుందేల్ ఖండ్ నుండి క్రీ॥శ॥ 17వ శతాబ్దం చివరి భాగంలో బందరుకు వలసవచ్చి స్థిర పడిన రాజస్థాన్ మిఠాయి తయారి దార్లు సర్వశ్రీ బొందిలి రామ్ సింగ్, బుద్ధా సింగ్ అన్నదమ్ములు తాము రాజస్థాన్ నుండి తెచ్చిన పరిజ్ఞానంతో బెల్లపు తొక్కుడులడ్డూలు తయారు చేస్తారు. అవే బందరు లడ్డూలు. వీరి నుంచి చక్కా నారాయణ స్వామి, అనుకొండ రాఘవయ్య కసిం వెంకటేశ్వర్లు, తోట చంద్రరావు, వెంకట స్వామి, కసిం సీతారామయ్య, మాగంటి మహాలక్ష్మయ్య, గౌరా మల్లయ్యలు బందరు మిఠాయి తయారీదారులు ఎదిగారు. మచిలీపట్నంలో ఈ పరిశ్రమ మీద ఆధారపడిన సుమారు 1000 మంది కార్మికులు ఉన్నారు.

బందరు బెల్లపు తొక్కుడు లడ్డూ ప్రపంచ వ్యాప్తంగా పేరు సంపాదించినది కనుక ఈ పరిశ్రమకు భౌగోళిక గుర్తింపు (జియోట్యాగింగ్) కొరకు సంక్షేమ సంఘం తరుపున బందరు మల్లయ్య స్వీట్స్ యజమాని గౌరా వెంకటేశ్వరరావు కృషి చేస్తున్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆర్‌ఎం గోనెల పెటెంట్ హక్కుల కోసం ఢిల్లీలో లడ్డూల సమాచారాన్ని అందించగా, దీనిపై మహ్మద్ సిలార్ (చరిత్ర పరిశోధకులు) సాక్ష్యమిచ్చారు. లడ్డూకు భౌగోళిక గుర్తింపు తెచ్చిన వారందరికీ బందరు వాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

గౌరా వేంకటేశ్వరరావు
అధ్యక్షులు
సెల్ : 7306809999

బృందావనపుర
బందరులడ్డు తయారీదారుల సంక్షేమ సంఘం
రి.నెం.103/2013
డోర్ నెం.14/354,ఈడేపల్లి, మచిలీపట్నం-521001, కృష్ణాజిల్లా.

# డాక్టర్లా ?... గూండాలా...?

**అప్పిచ్చువాడు వైద్యుడు**
**నెప్పుడు నెడతెగక బారు నేరును,**
**ద్విజుడగు జొప్పడిన యూర నుండుము**
**చొప్పడకున్నట్టి యూరు జొరవుకుమీ**
**సుమతీ**



అంటే అవసరనికి అప్పు ఇచ్చేవారు, ఆనారోగ్యానికి గురైతే వైద్యుడు,పంటలు పండటానికి ఎపుడూ నీరు ప్రవహించే ఏరు, ఉండే ఊరును ఎప్పుడూ విడవద్దు అని చెబుతారు. అంటే ప్రాధమికంగా మనం ఉండటానికి అవన్నీ ముఖ్యమని శతకకారుడి ఉద్ధేశ్యం. ఆసుపత్రులకు పేరుగాంచిన విజయవాడలో కార్పొరేట్ ఆసుపత్రుల డాక్టర్లు గూండాలుగా మారి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం తో నగరవాసులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎప్పుడైతే ప్రైవేటు విద్యాసంస్థలు వెలిశాయో...తదనంతరం కార్పొరేట్ ఆసుపత్రులు అభివృద్ధి చెందాయో అప్పుడే డాక్టర్లు వ్యాపారులైపోయారు.. కాస్త జ్వరానికి మందుబిళ్ల కెళితే అన్ని టెస్టులు రాసి డబ్బులూడగొడుతున్నారు. ఇక కాస్త పెద్ద జబ్బులొచ్చాయంటే చెప్పనక్కర్లేదు. ఆస్తులన్నీ పోగొట్టుకోవడమే...అసలు డాక్టర్ల స్వరూపమే మారిపోయింది. ఒకప్పుడు తండ్రి లాంటి వారని చెప్పుకునే వాళ్లు ఇప్పుడు ఏ కిడ్నీలు అమ్మేసుకుంటాడో.. ఏ లేని రోగానికి ఎన్ని ఆపరేషన్లు చేస్తాడో అని ప్రతి ఒక్క రోగీ భయపడుతున్నారు. నాల్రోజుల క్రితం జరిగిన విజయవాడలో జరిగిన ఘటనతో డాక్టర్లు వ్యాపారస్తుల నుంచి గూండాల స్థాయికి పెరిగి పోయారు. వాళ్లు చదివిందేమిటి ? చేస్తుందేమిటో వంటి మీద స్పృహ ఉండేచేస్తున్నారా అనిపిస్తుంది...

రాజకీయనాయకుల్లో ప్రజాసేవ కొరవడి స్వసేవతో మునిగితేలుతున్నారు. ఇదే సమయంలో రాజకీయాల్లో గూండాలు, రౌడీలు ప్రవేశించి ప్రజలను కాల్‌మనీ పేరుతో కాల్చుకుతింటున్నారని మేథావులు, రాజనీతిశాస్త్రవేత్తలు ఆందోళన చెందుతుంటే నగరంలోని కార్పొరేట్ ఆసుపత్రుల యజమానులైన డాక్టర్లు హవాలాను ప్రోత్సహిస్తూ, దాని ద్వారా డబ్బులకోసం ఫైనాన్షియర్ బ్రహ్మాజీరావుకు ముందుగానే నగదు చెల్లించడం, సదరు వ్యక్తి వాటిని తేవడంలో విఫలమైనందుకు డాక్టర్లంతా కలసి అతన్ని చితకబాది, తెల్లపేపర్లమీద సంతకాలు పెట్టించుకొని, ఆయన ఒంటిపై ఉన్న రెండున్నర కోట్ల రూపాయల నగదును తీసుకున్నారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నగరవాసులకు దిమ్మతిరిగిపోయింది. దీనిలో పడమటి సీఐ కెనడీ, ట్రాఫిక్ ఏసీపీ సూర్యచంద్రరావులు డాక్టర్లకు సహకరించారిని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితుడు బ్రహ్మాజీరావు సదరు కార్పొరేట్ ఆసుపత్రుల విస్తరణకోసం మలేషియా, సింగపూర్‌లో కేవలం వందరూపాయలకు 40 పైసల వడ్డీకి రూ.50 కోట్లు రుణం ఇప్పిస్తామని డాక్టర్ల దగ్గర ముందుగానే కోటిరూపాయలు తీసుకున్నాడంటున్నారు. హెల్త్ ఆసుపత్రి ఎండీ చలపాటి రవి, న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ లతో మరో ఆరుగురుపై ఫైనాన్షియర్ కేసు నమోదు చేశారు. అదే నిజమైతే స్థానికంగా బ్యాంకుల దగ్గర ఎక్కువ వడ్డీ అని తీసుకోలేదా ? లేదా అత్యాశకు పోయారా ? డాక్టర్లు కూడా సామాన్య ప్రజల్లా డబ్బులకోసం మోసగాళ్ల మాటలు నమ్ముతారా...కాస్తయినా ఆలోచించాలికదా... చావ చితక కొట్టారని చెబుతున్న బ్రహ్మాజీ తమను చాలా బాధలు పెట్టారని పలువురు కార్పొరేట్ ఆసుపత్రుల డాక్టర్లు వాపోవడం కొసమెరుపు.. కోట్లరూపాయలు హవాలాలో చేతులు మారుతున్నాయన్నా పోలీసులు దీన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. రాజధానిగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఈ అసాంఘిక శక్తుల పెరుగుదలను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలని రాజకీయ నిపుణులు, ప్రజలు కోరుతున్నారు...

**- ఖాన్**

## అలా మాట్లాడకండి
# సార్... ప్లీజ్



రాష్ట్రంలో సంపద సృష్టించడానికి అమెరికాలో సీఈఓలను కలసి రాష్ట్రంలో సంస్థలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరడం ఎంతో ముదావహం... ప్రపంచంలోని అనేక దేశాల్లో తెలుగువారు అనేక ఉన్నత స్థాయిల్లో ఉన్నారని, ఐటీల్లో నలుగురులో ఒక భారతీయుడు, ప్రతినలుగురు భారతీయుడిలో ఒక తెలుగువాడు ఉన్నారని చెప్పడం సంతోషం.. కర్నూలులో అతిపెద్ద సోలార్ పార్క్‌కు సిలికాన్ వ్యాలీ సహకరిస్తుందని చంద్రబాబు తెలిపారు. రెండవ కీలక ఒప్పదం ఐయోవా వర్సిటీతో మెగాసీడ్ పార్క్ ఏర్పాటుకు, నెదర్లాండు వర్సిటీతో రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని అగ్రగామిగా చేయడం వంటి అంశాలు ఇక్కడి రైతులకు ఆనందం కలిగించేదే... సిలికానాంధ్ర వర్సిటీలో 'మనబడి' కార్యక్రమాలు బాగున్నాయన్నారు. గూగుల్‌ఎక్స్ ప్రయోగాలకు రాష్ట్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేసేందుకు ఒప్పించానని కూడా ఆయన తెలిపారు. యాపిల్ , సిస్కో, క్వాల్‌కమ్, మోసేర్, జోహో, గూగుల్ ఎక్స్, టెస్లా మనరాష్ట్రం పట్ల ఉత్సాహం చూపాయనడం ప్రముఖ ఆర్కెటిక్ సంస్థ ఎంమోసెర్ అమరావతి నగర నిర్మాణంలో భాగస్వామిగా నిలుస్తాననడం రాష్ట్ర నిరుద్యోగులకు ఆనందం కలిగించేదే.. ఐటీ దిగ్గజం జోహో సంస్థ సీఈఓ శ్రీధర్ ఏపీలో తమ కార్యకలాపాలు ప్రారంభిస్తారనడం బాగుందికాని ఎప్పటికో తెలీదు..అమెరికాలోని తెలుగువారు నిర్వహిస్తున్న 28 సంస్థలు ఇక్కడ ప్రారంభిస్తాయని, ఏపీలో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని వినోద్ ఖాస్లా చెప్పారన్నారు. రాష్ట్ర కళాశాలల్లో సైబర్ సెక్యూరిటీ, డేటాఅనలిస్టు కోర్సులను ప్రవేపెడుతున్నామని తెలపడం ఇక్కడి విద్యార్థులకు ఆనందం కలిగించే విషయమే. ఇప్పటికే భారత్‌తో సహా 100 దేశాలు పైగా సైబర్ హాక్‌కు గురై విలవిలలాడుతున్న సమయంలో ఈ కోర్సులకు ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఏ విద్యాసంవత్సరం నుంచి వాటిని ప్రారంభిస్తారో ఆయన చెప్పలేదు. కేవలం కంపెనీల కోసమేకాదు.. లెర్నింగ్ కోసం కూడా వెళ్లామన్నారు. లెర్నింగ్‌కోస మయితే ప్రజాధనం ఉపయోగించడం సరికాదు.. ఇంత బతుకు బతికి ఇంటెనక చచ్చినట్లు అమెరికా వెళ్లి రాష్ట్రంలో అనేక సంస్థల కోసం ఒప్పంద పత్రాలు కుదుర్చుకుని వేల ఉద్యోగాలు యువతకు వస్తాయన్న చంద్రబాబునాయుడు స్నానం చేయకుండా పలు కార్యకమాలకు వెళ్లాననడం సమంజసం కాదు.

**- పఠాన్**

## పోలీసుల కళ్ళుగప్పి రిమాండ్ ఖైదీ పరారీ

**విజయవాడ:** రిమాండ్‌లో ఉన్న ఓ ఖైదీ పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు. రవి అనే వ్యక్తి పలు చోరీ కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. అతను ప్రస్తుతం విజయవాడలో రిమాండ్‌లో ఉన్నాడు. అయితే... శనివారం అతన్ని తాడేపల్లిగూడెం కోర్టుకు పోలీసులు తీసుకెళ్తుండగా చాకచక్యంగా తప్పించుకున్నాడు. దీంతతో అతని కోసం గాలిస్తున్నారు.

## ప్రపంచకప్ ఆర్చరీలో భారత్‌కు పసిడి

**షాంఘై:** భారత పురుషుల కాంపౌండ్ విలువిద్య బృందం అదరగొట్టింది. ప్రపంచకప్ స్టేజ్-1 పోటీల్లో పసిడి పతకం కైవసం చేసుకొంది. ఫైనల్లో అభిషేక్ వర్మ, చిన్నా రాజు శ్రీధర్, అమన్‌జీత్ సింగ్‌తో కూడిన భారత జట్టు కొలంబియాపై 226-221 తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనింగ్ సెట్‌లో 58-57తో స్వల్ప ఆధిక్యం పొందిన టీమిండియా ఆ తర్వాత మూడు సెట్లలో అదుతేంగా రాణించింది. కొలంబియా మూడో సెట్లో మాత్రమే 52-52తో స్కోర్ సమం చేయగలిగింది.

## రైతులు సహకరిస్తే సంక్షోభాలను అధిగమిస్తా : చంద్రబాబు

**చిత్తూరు :** రైతులు సహకరిస్తే సంక్షోభాలను అధిగమిస్తామని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.వచ్చే ఏడాదిలో 2 లక్షల 50 వేల ఎకరాల్లో బిందు సేద్యానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటికే అయ్యవాండ్లపల్లెలో రెండెకరాల్లో చెరువు తవ్వి 50 ఎకరాల మామిడి తోటలకు డ్రిప్‌తో నీటిని అందిస్తున్నామని ఆయన అన్నారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఆయన రొంపిచర్ల మండలంలో పర్యటిస్తున్నారు. పలు అభివ ృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నగరి దళితవాడలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ నీరు, ప్రగతి కోసం ఉద్యమం చేశానని, ఈ ఉద్యమంలో 3,500 పనులు చేయబోతున్నామని చెప్పారు. ఒక లక్ష పంట సంజీవని కింద, పంట కుంటలు తవ్వబోతున్నామని, నదుల అనుసంధానం వల్లే సీమకు నీరు ఇస్తున్నామని చెప్పారు. జిల్లాలో 37 శాతం తక్కువ వర్షం పడినా.. వ్యవసాయంలో 14 శాతం వృద్ధి సాధించామని సీఎం తెలిపారు. రూ.4 కోట్లతో చెరువులు నింపేందుకు ప్రాజెక్టు మంజూరు చేసినట్లు చంద్రబాబు చెప్పారు. రొంపిచర్లలో షాదీఖానా, రోడ్డు వెడల్ప కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్య ఉండకూడదని, రౌడీయిజాన్ని సహించేది లేదని ఆయన అన్నారు. తిరుపతిని అన్నివిధాలుగా అభివ ృద్ధి చేస్తున్నట్లు సీఎం తెలిపారు. జిల్లాకు ఇండస్ట్రియల్ కారిడార్, అపెరల్ పార్కులు, వ్యవసాయ ఆధార పరిశ్రమలు వస్తున్నాయని, ఇక్కడి యువతకు ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు వెల్లడించారు. విశాఖకు 15 రోజులకో ఐటీ కంపెనీ వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, అమర్‌నాథ్‌రెడ్డి, స్థానిక నేతలు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ బాలిక ప్రపంచ రికార్డు
### ఎవరెస్ట్ బేస్‌క్యాంప్ పర్వతారోహణ

**విశాఖపట్నం :** విశాఖ నగరానికి చెందిన నౌకాదళ కమాండర్ కార్తికేయన్ కుమార్తె ప్రపంచ రికార్డు సృష్టించింది. తన తండ్రితో పాటు పర్వతరోహణలో పలుమార్లు పాల్గొన్న ఆ చిన్నారి ఏకంగా ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడానికి నిర్ణయిచుకుంది. తొమ్మిది సంవత్సరాల తొమ్మిది నెలల వయస్సు కామ్య కార్తికేయన్ తన తల్లి లావణ్యతో కలిసి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,464 మీటర్ల ఎత్తు) వరకు చేరుకుంది. ఈ నెల 16వ తేదీకి ఆ యాత్ర పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతి పిన్నవయస్సులో ఎవరెస్ట్ బేస్‌క్యాంప్ వరకూ చేరుకున్న రెండో బాలికగా ప్రపంచరికార్డు సృష్టించినట్లు అధికారులు తేల్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భారతదేశం నుంచి తక్కువ వయసులో ఎవరెస్ట్ బేస్‌క్యాంప్ వరకూ ఎవరూ వెళ్లకపోవడంతో ఆమె జాతీయ, రాష్ట్రస్థాయి రికార్డులను సొంతం చేసుకున్నట్టయింది. రోజుకు 12 కి.మీల నుంచి 14 కి.మీల వరకు పర్వతారోపణ చేసి అనుకున్న లక్ష్యాని చేరుకుంది.

# అసహనానికి అర్థం ఉంది...



జగన్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడంపై ఏపీ అధికారపక్ష నాయకులు అసహనానికి గురవుతున్నారని అందరూ భావిస్తున్నారు. ఎవరు ఎక్కడకు వెళ్లినా క్లాస్ టీచర్‌కు చెప్పి వెళ్లాల్సిన పరిస్థితిలా ఉందని వాపోతున్నారు గాని వారి అసహనానికీ అర్థం ఉంది. రాష్ట్రంలో బీజేపీ బలపడే అవకాశం చంద్రబాబు ఇవ్వనందున టీడీపీతో కటీఫ్ చేసుకుంటానికి బీజేపీ రెడీగా ఉందని వార్తలందుతున్నాయి. ఇంతేకాదు ఎప్పటి నుంచో టీడీపీకి వ్యతిరేకంగా ఉందామన్నా కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడి వల్ల కొనసాగించ ివలసి వస్తోందని అందువల్ల ఆయన్ను తమిళనాడు లేదా మరేదైనా రాష్ట్రానికి గవర్నర్‌గా పంపి తెలుగుదేశానికి బై చెప్పాలే యోచనలో ఉన్నట్లు ఢిల్లీ నుంచి సమాచారం.. జూన్25న రాష్ట్రపతి ఎన్నికలు ఉన్నందున వాటి తర్వాత ఆగస్టులో ఈ పనిని చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంటే తెలుగుదేశం ప్రభుత్వానికి ఆగస్టు సంక్షోభం తప్పదనుకుంటా..

ఇంత కథ ఉండటంతోనే మంత్రులు అసహనానికి గుర్రైయ్యారని తెలుస్తోంది. ఈసమయంలోనే మా పార్లమెంటు సభ్యులు ఎన్‌డీఏ ప్రభుత్వం బలపరచిన వ్యక్తికి ఓటేస్తారని వైసీపీనేత జగన్ బయటకు వచ్చి చెప్పడంతో తెలుగుదేశం వారికి కంగారు ఎక్కువైందని గుసగుసలు వస్తున్నాయి. అయినా ఎంతో పాలనా అనుభవం ఉన్న చంద్రబాబు దీనికి విరుగుడు ఆలోచించగలరని తెలుగుదేశం నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అమెరికా నుంచి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి ప్రధానిని విమర్శించకుండా జగన్‌ను మాత్రమే టార్గెట్ చేయాలని పార్టీ వర్గాలకు ఆదేశించడం కూడా ఆయన మార్కు రాజకీయంగా చెప్పుకోవచ్చు. మరో విషయం చంద్రబాబునాయుడు అమెరికా నుంచి విమానం దిగగానే సరాసరి రాష్ట్రానికి చేరుకోకుండా ఆరుగంటలపాటు అదృశ్యం అయిన విషయంలో కూడా ఢిల్లీ తెలుగు నాయకులు చెప్పేదేమంటే ఇదే విషయంపై చంద్రబాబుకు హెచ్చరిక జారీ అయిందని ఢిల్లీ వర్గాల భోగట్టా...

ప్రధానిని జగన్‌కలుసుకున్న విషయంపై రాష్ట్రబీజేపీ శ్రేణులు తెలుగుదేశంపై తిరగబడతాయని గుర్తించలేని టీడీపీ నేతలు అవాకులు చెవాకులు పేల్చేరు. విశాఖ బీజేపీ ఎంపీ విష్ణురాజు మోడీ-జగన్ కలయికకు మద్దతు నివ్వడంతో మిగతావారు మౌనాన్ని ఆశ్రయించక తప్పలేదు. అంతేకాదు ఎంపీ సుజనా చౌదరి జగన్ ప్రధానిని కలిస్తే అభ్యంతరం లేదు.. అది తప్పుకాదు అనికూడా అనడం గమనార్హం. రాష్ట్ర మంత్రి సోమిరెడ్డి కూడా అదే తీరులో సమాధానం చెప్పారు. దీంతో ఆ ప్రస్తావన ఆగిపోయింది.

వాస్తవానికి 2014లో జరిగిన ఎన్నికల్లో జగన్‌తో పొత్తుకే బీజేపీ ఉత్సుకత చూపింది.అయితే మతతత్వపార్టీతో ముందుకెళడానికి ఆనాడు జగన్ వెనక్కు తగ్గారు. ఇదే సమయంలో బీజేపీలోని వెంకయ్యానాయుడు తెలుగుదేశంతో దోస్తీకి కృషి చేసి విజయం సాధించారు. దీనికి కృతజ్ఞతగా వెంకయ్య నాయుడి స్వర్ణభారతి ట్రస్ట్‌కు తెలుగుదేశంపార్టీ రాష్ట్రం అంతటా భూములు కట్టబెట్టిందని వామపక్షాలు కోడై కూస్తున్నాయి. అయితే ఏ మతతత్వపార్టీ అని జగన్ దూరంగా ఉన్నారో ప్రస్తుతం అదే పార్టీకి ఆయన మద్దతు పలుకుతున్నారన్నది స్పష్టం. కొత్త రాజకీయపొత్తులు ఎటు దారి తీస్తాయో వేచిచూడాల్సిందే...

**- బోస్**

# పేదలను ఇబ్బందులు పెడితే సహించం



**రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు** : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ గద్దెఅనురాధ అధ్యక్షతన జరిగింది. పోలవరం కుడికాలువ పనులు ఈ నెలాఖరులోగా పూర్తిచేసి పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు సాగు కోసం అందించడం జరుగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. జిల్లాలో నీరు ప్రగతి కార్యక్రమం అమలు గురించి జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ పులిచింతలతో 4.7 టిఎంసిల నీటిన నిలబెట్టామని ప్రకాశం బ్యారేజి పనులు ఈ నెల 20 నాటికి పూర్తి చేసి త్రాగునీరు అవసరాల కోసం నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫించన్ల పంపిణీకి సంబంధించి గ్రామాల్లో బ్యాంకు కరస్పాండెంట్లపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, పేదలను ఇబ్బందులు పెడితే సహించమని జడ్‌పిటిసి సభ్యులందరితో మాట్లాడి వారి అభిప్రాయాలు తీసుకుని నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పసుపు మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తున్నందువల్ల గిట్టుభాటు ధర లభిస్తున్నదని, రైతులు గుంటూరుకు తమ పంటను తీసుకెళ్ళవలసి వస్తుందని, జిల్లాలో కంకిపాడులో పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులకు సౌలభ్యంగా ఉంటుందని సభ్యులు కోరగా ఈ ప్రాంతంలో పండించే పసుపు విస్తీర్ణం, దిగుబడులు తదితర వివరాలు సేకరించి తగిన ప్రతిపాదనలను మార్క్‌ఫెడ్‌కు పంపాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. మార్క్ ఫెడ్ చైర్మన్ కంచి రామారావు సమవేశంలో మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాను రెండుగా విభజించాలని కోరగా డీలిమిటేషన్ ప్రతిపాదనలు కేంద్రం వద్ద ఉన్నాయని, తగిన సమయంలో తగు నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి కార్పోరేషన్ ద్వారా శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, సరైన నైపుణ్యం లేని నిరుద్యోగ యువతకు 450 శిక్షణా కేంద్రాల ద్వారా లక్షమందికి శిక్షణ ఇస్తున్నట్లు ప్రతి నియోజకవర్గంలో జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.బందరు పార్లమెంటు సభ్యులు కొనకళ్ళనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాది అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. చైర్ పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ ఐటి కంపెనీలు పెద్ద ఎత్తున జిల్లాకు రావడం వల్ల యువతకు ఉపాది అవకాశాలు మెరుగవుతాయని, ఐటి దిగ్గజం హెచ్‌సిఎల్ జిల్లాలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నదని, మేధా టవర్స్‌లో 15 ఐటి కంపెనీలు ఇప్పటికే వచ్చాయని, ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రికి జేజేలు పలకాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఆన్‌లైన్ బెన్ఫిషరీ మానిటరింగ్ సిస్టం ద్వారా కార్పోరేషన్ రుణాలు మంజూరు పరిశీలిస్తున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, కాపు కార్పోరేషన్ ద్వారా రుణాలు పొందే లబ్దిదారులు 2 ఖాతాలను తెరవాలన్నారు. నీరు ప్రగతి కార్య క్రమం జిల్లాలో యుద్ద ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. జిల్లాలో రికార్డు స్థాయిలో 1లక్షా 40 వేల మంది ఉపాధికూలీలు పనిచేస్తున్నారని అన్ని గ్రామ పంచాయితీల్లో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో బచ్చుల అర్జునుడు, తంగిరాల సౌమ్య, మేకా ప్రతాప్ అప్పారావు, పిన్నమనేని వెంకటేశ్వరరావు, శయన పుష్పావతి, ఎన్‌వివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 297 రద్దు చేయాలని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

**మచిలీపట్నం టౌన్:** జీఓ నెం.279 రద్దు చేయాలని, జీఓ నెం. 151 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎ.పి. మున్సిపల్ వర్కర్స్ యునియన్, ఎ.పి. మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాయలం వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కరపాటి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్తకొత్త జీఓల ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలని చేసే ప్రయత్నం మంచిది కాదని అన్నారు. నిరంతరం శ్రమతో కూడుకున్న మున్సిపల్ వర్కర్స్ వారికున్న కొద్దిపాటి హక్కులను కూడా హరించివేయడం తగదన్నారు. 279జీఓను రద్దు చేసే వరకు పోరాటాలు ఆగమని హెచ్చరించారు.

ఏఐటియూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ జీఓనెం.151 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని పోరాటలు చేస్తుంటే స్పందించని ఈ ప్రభుత్వం బడా బాబులకు తొత్తుగా మారిందని అన్నారు. మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్ల ఉపాధ్యక్షులు యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ 279జీఓను రుద్దు చేసి పేద కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవభక్తుని నిర్మల మాట్లాడుతూ దేశంలో ఆరాచక శక్తులు పరిపాలిస్తున్నట్లుగా ఉందన్నారు. కార్పొరేట్ శక్తులకు సలాం అంటూ ఇతర దేశాలు పర్యటించే నాయకులు ఈరాష్ట్రంలో ఉన్న చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించుకోలేని స్థితిలో వున్నారని విమర్శించారు. సీఐటీయూ గౌరవాధ్యక్షులు రాజారావు, నాయకులు చౌటపల్లి రవి, వి.వి రమణ, సిహెచ్ జయరావు దీక్షకు మద్దతు తెలుపగా శీరంశెట్టి లలిత, తాడిశెట్టి రామకృష్ణ, సింగంరెడ్డి వెంకటశ్వరావు, నళిని, శ్రీను, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ టౌన్ ప్రెసిడెంట్ పల్లి శేఖర్ దీక్షలో కూర్చున్న వారిలో ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర , ఎంపీ కొనకళ్ళ

**రా.వా.ప్రతినిధి- మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు** : రాష్ట్ర న్యాయ, యువజన సంక్షేమం, క్రీడలశాఖా మంత్రి కొల్లు రవీంద్ర ఆర్‌అండ్ బి అతిథి గృహంలో ఎంపి కొనకళ్ళ నారాయణరావుతో కలిసి 10 మంది లబ్దిదారులకు ఉన్నత వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రు,4,36,320 ల చెక్కులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆర్దిక పరిస్దితులు బాగోలేని వారికి ఉచిత వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధినుండి ఆర్దిక సాయం అందజేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అందరికీ ఆరోగ్యం లక్ష్యంతో ఎన్‌టిఆర్ వైద్యసేవ, ఉచిత వైద్య పరీక్షలు, తదితర వైద్య పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమస్దానంలో నిలుపుతున్నారని అన్నారు. నియోజక వర్గంలో ఇప్పటిదాకా 1,20 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి అందించినట్లు, ఇటీవల క్యాన్సర్ రోగికి 15 లక్షల రూపాయలు ఆర్దిక సాయం ఎల్‌ఓసిగా అందించినట్లు తెలిపారు. బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలకు వైద్య సహాయం అందించడంపై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటూ అనేక వైద్య పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని రీతిగా వైద్య సాయం అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లంకె నారాయణ ప్రసాద్, మునిసిపల్ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, పార్టీ నాయకులు కుంచె నాని, బూరగడ్డ రమేష్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## 'అమ్మ'కు ఆర్థిక సాయం

- ప్రసూతి ప్రయోజన పథకానికి కేబినేట్ ఆమోదం
- తొలికాన్పుకు ఆరువేలు

**న్యూఢిల్లీ :** గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు రూ.6 వేల ఆర్థిక సాయాన్నందించే ప్రసూతి ప్రయోజన పథకానికి కేంద్రం కేబినేట్ ఆమోదం తెలిపింది. అయితే ఇది మొదటి కాన్పుకు మాత్రమే వర్తిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర కేబినేట్ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. భేటీ నిర్ణయాలను విద్యుత్ శాఖ మంత్రి పీయుష్ గోయల్ మీడియాకు వివరించారు. 'పాలిచ్చే తల్లికి (మొదటి కాన్పు) రూ.6వేలు అందిస్తాం.

ఇందులో రూ.5వేలను మూడు విడతల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ నేరుగా తల్లి అకౌంట్లోకి వేస్తుంది. అని మంత్రి వెల్లండిచారు. గర్భవతిగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పుడు రూ.1000, అర్నెల్ల తర్వాత రూ.2000, అస్పత్రిలో బిడ్డ పుట్టిన తర్వాత మరో రెండు వేల రూపాయలను (మొదటివిడత బీసీజీ, ఓపీవీ, డీపీటీ, హెపటైటిస్-బి టీకాలువేయించుకున్నారన్న ధ్రువీకరణ తర్వాతే) అందజేస్తారు. మిగిలిన ప్రసూతి లాభాలు ప్రస్తుతమున్నట్లుగానే వర్తిస్తాయి. మొత్తంగా కలుపుని తల్లుల ఖాతాలో రూ.6వేలు చేరతాయి. అయితే, కేంద్రం, రాష్ట్ర, ప్రభుత్వాల, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు ఈ పథకం వర్తించదు. అయితే రెండో కాన్పుకు ఈ ప్రసూతి ప్రయోజన ప్రథకాన్ని వర్తింపజేయకపోవటంపై మహిళా సంఘాలు మండిపడుతున్నాయి.

## మన కోసం

**జనరల్ స్టోర్స్**

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

**రియల్ ఎస్టేట్**

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

**రెస్టారెంట్స్**

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మీ,గణపతి | 9948462515 |
| అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |
| స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |

**ఎలక్ట్రికల్ వర్క్స్**

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

**షాప్స్**

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుభాని | 97040 74820, |
| వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 08645-244484 |
| ఓ.కె.టైలర్స్ | తుళ్ళూరు | వెంకటేశ్వరరావు | |
| చైతన్య గోదావరి | | | |
| గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |

**ట్రేడర్స్**

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

**జ్యూయలర్స్**

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |



శ్రీ కల్కి అందరివారు
ఎం.బేగ్
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
8143307812
ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

# భారత దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ

**( మే27 వర్ధంతి సందర్భంగా)**

భారత స్వాతంత్ర్యపోరాటములో ప్రముఖ నాయకుడు జవాహర్ లాల్ నెహ్రూ, రచయిత, పండితుడు మరియు చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ–గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు.

1952లో భారతదేశ మొట్ట మొదటి సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినపుడు ప్రధాని అయ్యారు. అలీనోద్యమ స్థాపకుల్లో ఒకరైన నెహ్రూ యుద్ధానంతర కాల అంతర్జాతీయ రాజకీయాలలో ముఖ్య వ్యక్తి.

ఆగష్టు 15 1947లో భారత దేశం స్వాతంత్రం సంపాదించినపుడు న్యూఢిల్లీలో స్వతంత్ర భారత పతాకాన్ని ఎగురవేసే గౌరవం దక్కిన ఏకైక భారతీయుడు నెహ్రూ. పార్లమెంటరీ స్వేచ్ఛావాద సుగుణాల పట్ల గుర్తింపుతో పాటు పేద మరియు అణగారిన వర్గాల పట్ల వ్యాకులత, నెహ్రూ తన విధానాలు రూపొందించటంలో 'నవ భారత రూపశిల్పి'గా చరిత్రకారులు పేర్కొంటారు.

నేటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ నగరంలో, సంపన్న న్యాయవాది అయిన మోతిలాల్ నెహ్రూ మరియు స్వరూప్ రాణిల ప్రధమసంతానంగా నెహ్రూ జన్మించారు. మోతీలాల్ చాలా సంవత్సరాల క్రితం అలహాబాద్ కు తరలి వెళ్లి న్యాయవాద వృత్తిలో విజయవంతమయ్యారు. రాజకీయాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ నాయకత్వంలోని భారత స్వాతంత్ర్య సంగ్రామం ఆయనను ఆకర్షించింది. 1919లో జలియన్ వాలా బాగ్‌లో ఆందోళనకారులపై ఆంగ్లేయుల ఊచకోత తరువాత, నెహ్రూ తీవ్ర ప్రతీకారంతో తన శక్తులన్నీ స్వాతంత్ర్య సంగ్రామానికే



కేటాయించారు. మొదటి తన కుమారుని రాజకీయ యోచనను సందేహించినా, తరువాత స్వాతంత్ర్య సముపార్జనకు కాంగ్రెస్ ప్రయత్నాలలో మోతీలాల్ కూడా పాల్గొన్నారు. అతి త్వరగా నెహ్రూ, గాంధీ గారి నమ్మినబంటుగా గుర్తింపు పొందారు. ఆయన ఉద్యమాలు, ఆహింసాయుతమైనవే అయినప్పటికీ, ఆయన జీవితకాలంలో తొమ్మిది సంవత్సరాలు కారాగారంలో ఉండేటట్లు చేస్తాయి. కారాగారంలో ఉన్న కాలంలో నెహ్రూ, "గ్లింప్సెస్ అఫ్ వరల్డ్ హిస్టరీ (1934), తన జీవిత చరిత్ర" (1936), మరియు "ది డిస్కవరీ అఫ్ ఇండియా "(1946) రచించారు. ఈ రచనలు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయనకు పెరుగుతన్న కీర్తితో పాటు రచయితగా కొంత ప్రత్యేకతను సంపాదించి పెట్టాయి. ఫిబ్రవరి 8, 1916 లో కాశ్మీరి బ్రాహ్మణ వంశానికే చెందిన కమలాకౌర్‌తో అయన వివాహం జరిగింది. వారి గారాల పట్టి ఇందిరాగాంధీ. కమలా నెహ్రూ స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకుగా పాల్గొన్నారు కానీ 1936లో క్షయ వ్యాధితో మరణించారు. నెహ్రూ తన శేష జీవితం మొత్తం ఒంటరిగానే గడిపారు. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మానేజ్మెంట్ వంటి అనేక ఉన్నత విద్యా సంస్థలను ఆయన ప్రభుత్వం నెలకొల్పింది. భారత దేశ బాలలందరికీ నిర్బంధ, ఉచిత ప్రాథమిక విద్య అందించాలనే సంకల్పాన్ని నెహ్రూ తన పంచ–వర్ష ప్రణాళికలు రూపొందించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. 1964 మే 24న గుండెపోటుతో ఆయన మనందరికీ భౌతికంగా దూరమైనా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో ఆయన మనందరి హృదయాల్లో నిలిచిపోయారు.

ఢిల్లీ లోని నెహ్రూ నివాసము నెహ్రూ జ్ఞాపకార్థం మరియు కుటుంబం వారసత్యంగా కాపాడబడుతున్నాయి. ప్రపంచదేశాల మధ్య అలీనోధ్యమం, దర్శినికత ఎప్పటకీ మార్గదర్శకమే....

# తెలుగు జాతికి మారుపేరు ఎన్టీ రామారావు

**(28న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా)**

తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో పిలుచుకొనే నందమూరి తారక రామారావు 1923 మే 28 న కృష్ణాజిల్లా నిమ్మకూరులో లక్ష్మయ్య చౌదరి, వెంకటరావమ్మలకు జన్మించారు. ఒక గొప్ప నటుడు, ప్రజానాయకుడు. తెలుగు, తమిళం మరియు హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో నటించారు. తన ప్రతిభను కేవలం నటనకే పరిమితం చేయకుండా పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయాడు.. రామారావు 1947లో పట్టభద్రుడయిన రామారావు మద్రాసు సర్వీసు కమీషను . పరీక్ష రాసిన 1100 మంది నుండి ఎంపిక చేసిన ఏడుగురిలో ఒకడుగా నిలిచాడు. అప్పుడు ఆయనకు మంగళగిరిలో సభ–రిజిస్ట్రారు ఉద్యోగం లభించింది. అయితే సినిమాలలో చేరాలనే ఆశయం కారణంగా ఆ ఉద్యోగంలో మూడు రావాలకంటే ఎక్కువ ఉండలేకపోయాడు.

**రాజకీయ ప్రవేశం :** 1978లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారానికి వచ్చినా కాంగ్రెసు పార్టీ అంతర్గత కుమ్ములాటల వలన అపకీర్తి పాలయ్యింది. తరచూ ముఖ్యమంత్రులు మారుతూ ఉండేవారు. ఐదు సంవత్సరాల కాలంలో నలుగురు ముఖ్యమంత్రులు మారారు. ముఖ్యమంత్రిని ఢిల్లీలో నిర్ణయించి, రాష్ట్రంలో శాసనసభ్యుల చేత నామకార్థం ఎన్నిక చేయించేవారు. ఈ పరిస్థితి



కారణంగా ప్రభుత్వం అప్రదిష్ట పాలయింది. 1981లో ఊటీలో సర్దార్ పాపారాయుడు చిత్రం షటింగు విరామసమయంలో ఒక విలేఖరి, మీకు ఇంకో 6 నెలల్లో 60 సంవత్సరాల నిండుతున్నాయి. కదా, మరి మీ జీవితానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకుంటున్నారా? అని అడిగాడు. దానికి జవాబుగా నేను నిమ్మకూరు అనే చిన్న గ్రామంలో పుట్టాను. తెలుగు ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. వారికి నేనెంతో రుణపడి ఉన్నాను. కాబట్టి నా తరువాత పుట్టిన రోజునుంచి నా వంతుగా ప్రతీనెలలో 15రోజులు తెలుగుప్రజల సేవకోసం కేటాయిస్తాను అని చెప్పాడు. ఆయన చేయబోయే రాజకీయ ప్రయాణానికి అది మొదటి సంకేతం. పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తరువాత మూడు దఫాలుగా దాదాపు 8 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి, అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలిచారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా పీవీ సింధు

**ప్రజాసేవల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం**



**రా.వా.ప్రతినిధి– అమరావతి :** ప్రజాసేవల చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన పీవీ సింధుకు గ్రూపు–1 ఉద్యోగం ఇచ్చేందుకు వీలుగా ఈ చట్టసవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. జీఎస్టీ బిల్లు ఆమోదం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినశాసనసభ సమావేశంలో జీఎస్టీతోపాటు ఈ బిల్లును కూడా ఆర్థికమంత్రి యనమలరామకృష్ణుడు ప్రవేశపెట్టారు. క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈబిల్లు దోహదపడుతుందని ఈ సందర్భంగా బిల్లు ప్రాధాన్యతను యనమల వివరించారు. 2016లో బ్రెజిల్ రిమోడి జెనెరిమోలా జరిగియోలా జరిగిన ఒలింపిక్ క్రీడల్లో బ్యాట్ మింటెన్‌లో వెండి పతకాన్ని సాధించిన పీవీ సింధుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్–1 సర్వీసులో ఆమె కోరుకున్న ఉద్యోగం కల్పించాలని మంత్రివర్గం తీర్మానించిందని తెలిపారు.

## విద్యుత్ కొరత లేదుకానీ....

**రా.వా.అమరావతి :** విద్యుత్ కొరతలేదు కాని నిరంతర సరఫరా చేయటం కష్టంగా ఉందని, ఎండతీవ్రతకు విద్యుత్ స్టేషన్‌లోని సామాగ్రి ఉపకరణాలు దెబ్బతింటున్నాయని డిస్కం అధికారులు తెలిపారు. అత్యధిక ఉష్ణోగ్రత వల్ల తాడికొండలోని 220/132/33 కే.వీ.సబ్‌స్టేషన్,133 కె.వీ సబ్‌స్టేషన్ (ఆటోనగర్,విజయవాడ)లో పడిపోవడంతో గత మంగళవారం కొన్ని గంటలు పాటు విద్యుత్ అంతరాయం కలిగింది. పాత సబ్‌స్టేషన్లు అవటం, ఎండతీవ్రతతో సబ్‌స్టేషన్లు పనిచేయటం మానేస్తున్నాయన్నారు. 45 డిగ్రీలు ఉష్ణోగ్రత వద్ద ఆయిల్ ఉష్ణోగ్రత 70 నుండి 80 డిగ్రీల సెంటీగ్రేడు రేడియేటర్‌లలో ఉంటుందని,తరచూ రేడియోటర్లను నీటితో స్ప్రే చేసి చల్లపరుస్తున్నామన్నారు. తాత్కాలిక సచివాలయంలో ఉష్ణోగ్రతను తగ్గించటానికి లోపం ఉన్నా రోడ్లు,ఇతర పరిసరాలను నీటితో తడుపుతున్నారు.33 కె.వి. లైన్లతో విద్యుత్తును సచివాలయ కార్యాలయాలకు అందిస్తున్నామని విద్యుత్ అధికారులు తెలిపారు.

రాజధాని అమరావతి ప్రాంతంలో కరెంటు వాడకం రోజురోజుకూ ఎక్కువ అవుతోంది. ఎండతీవ్రంగా ఉండటంతో ఎ.సిలు,కూలర్‌లు, ఫ్యాన్‌లు వాడటం వల్ల కరెంటు డిమాండ్ పెరుగుతూ ఉంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ తమ పవర్ స్టేషన్‌లోని ఎక్విప్‌మెంట్‌ను ఎండతీవ్రతను రక్షించుకోవటానికి ప్రయత్నిస్తోంది. గత శనివారం ఒక్కరోజే కృష్ణాజిల్లాలో 801 మెగా వాట్లు కరెంటు అవసరమైందని గుంటూరు జిల్లాలో 762 మెగావాట్లు వాడకం నమోదైందని ఎ.పి. పవర్ డిస్కం తెలిపింది. 16.33 మిలియన్ యూనిట్‌లు కృష్ణాజిల్లాలో వాడితో దాంట్లో 6 మిలియన్ యూనిట్‌లు కేవలం విజయవాడకే అవసరమైందని డిస్కమ్ అధికారులు వెల్లడించారు

# 160 ఎకరాల్లో అసెంబ్లీ

**10 అంతస్తులుగా సచివాలయం నిర్మాణం**

**రా.వా ప్రతినిధి– అమరావతి :** పరిపాలనా నగరంలో నూతనంగా నిర్మించబోయే రాష్ట్ర శాసనసభ భవంతిని రాజధానికే తలమానికంగా వుండేలా తీర్చిదిద్దడం కోసం 160 ఎకరాల మేర ప్రాంగాణాన్ని కేవలం జల, హరిత అవసరాల కోసమే వదిలిపెడతారు. అమరావతి నగర నిర్మాణ పురోగతిపై వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. పరిపాలన నగర నిర్మాణ ఆకృతులు, ప్రణాళిక 90 శాతం పూర్తయ్యాయని సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈనెల 12 నుంచి 16 వరకు లండన్‌లో ఆకృతులపై జరిగిన కార్యగోష్టిలో పాల్గొన్నామని తెలిపారు. ముఖ్యంగా శాసనసభ కట్టడం, ప్రజారవాణా వ్యూహం, జలవనరులపై నార్మన్ ఫోస్టర్ బృందంతో విపులంగా చర్చించామని చెప్పారు. ఈనెల 22న ఫోస్టర్ బృందం మలివిడత ఆకృతుల్ని అందిస్తుందన్నారు. క్రిస్ బెర్గ ఆధ్వర్యంలో ఇప్పటికే 90 శాతం ప్రణాళిక పూర్తయిందని, ఈ ఆకృతుల్ని పరిశీలించిన తర్వాత ఇంకా ఎవైనా సూచనలు, సలహాలందిస్తే వాటిని పొందుపరుస్తూ తుది సచివాలయం భవంతి 8 నుంచి 10 అంతస్థులతో కనీసం 5 లక్షల చదరపు అడుగులు విస్తీర్ణంలో ఉంటుందని వెల్లడించారు. మొత్తం 26 వేల మంది ఉద్యోగులకు కార్యస్థానంగా ఉండేలా సచివాలయం నిర్మాణం



చేపడతామన్నారు. రాష్ట్ర సచివాలయం భవంతి చూడడానికి ఆక్షణీయంగా వుండడమే కాక ఉద్యోగులకు సౌకర్యవంతంగా, ఆహ్లాదంగా వుండేలా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే అసెంబ్లీ, సచివాలయ భవనాలు తెలుగుజాతి తరతరాల సంస్కృతి, వారసత్వ సంపద, చరిత్రలకు అద్దం పట్టేలా ప్రతి ఒక్కరూ వీటిని చూసి స్ఫూర్తి పొందేలా వుండాలని స్పష్టం చేశారు. యువర్ కార్, లీజ్ యువర్ కార్, రెంట్ యువర్ కార్ అనే కాన్సెప్ట్ నడుస్తోందని, అమరావతిలో డ్రైవర్‌లేని కార్లు నడపాలని ఆకాంక్షించారు. హైపర్‌లైప్ టెక్నాలజీ, మెట్రో రైలు వ్యవస్థ, ఎలక్ట్రికల్ కార్లు, జల రవాణా, బీఆర్‌టీఎస్ వంటి అన్నిరకాల రవాణా వ్యవస్థలు ఏర్పాటు చేసేకునేందుకు రూపొందించాలని సూచించారు. నగర ముఖ్య కూడలి నుంచి సచివాలయం వరకు డ్రైవర్‌లేని ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తాయని, పరిపాలనా నగరంలో ఒక రోడ్ నుండి మరొక రోడ్‌కు కాలినడకన చేరుకోవడానికి 5 నిముషాలు పట్టేలా వుంటుదన్నారు. బస్సు, రైలు, వాటర్ ట్యాక్సీలన్నింటికీ కలిపి ఒకే టిక్కెట్ విధానం వుండే పద్ధతిని ప్రవేశపెడతామని సీఎం చెప్పారు. రాజధానిలో ఫ్లైఓవర్లు లేనిదే నగరానికి ఆకర్షణవుండదని, అందువల్ల ప్రపంచవ్యాప్తంగా అత్యున్నతంగా వున్న తొలి 100 ఫ్లైఓవర్లను పరిశీలించి వాటిలో అత్యుత్తమైన వాటిని ఎంపిక చేయాలని ఆదేశించారు. ఇంథన విశ్వ విద్యాలయాన్ని ఈ ఏడాది నుంచే ప్రారంభించడానికి అవసరమైన అన్ని సన్నాహాలు చేయాలని ఇంథవశాఖ కార్యదర్శి అజయ్‌జైన్‌కు సూచించారు.

# బాహుబలి కథా..కమీషు..



దేశంలోనేకాదు అన్నిదేశాల్లోనూ విజయఢంకా మోగిస్తున్న బాహుబలిని.. జపాన్,చైనా భాషల్లోకి డబ్ చేస్తున్నారు. అందాల నటి ప్రియాంక చోప్రా నటించిన బేవాచ్ వద్దని, బాహుబలిని విడుదల చేయాలని పాక్ ప్రజలు కోరుతున్నారు.. దానిక్రేజ్ అటువంటిది మరి... విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన రాజమౌళి సినిమాలన్నీ విదేశీ భాషల చిత్రాల నుంచి కాపీలే అని సినీ పండితులు చెబుతారు. ఆయన సినీ ప్రస్థానం స్టూడెంట్ నెంబర్1, జూనియర్ ఎన్టీఆర్‌తో మొదలైంది. కాగా, నితిన్ హీరోగా చేసిన సై సినిమా 'ఎనీ గివెన్ సండే 'నుంచి మూల కథను తీసుకొని నేటివిటీకి తగ్గట్టుగా మలచుకున్నారు. మగధీర సినిమా 'ది మిత్ జాకీచాన్,' నుంచి తీసుకున్నది. ఈ సినిమా హిట్‌తో మెగా ఫ్యామిలీతో బేదాభిప్రాయాలు రావడంతో నాని లాంటి చిన్న




హీరోతో అదీ హీరోయిజం కూడా లేకుండా ' ఈగ' తీసి సూపర్‌డూపర్ హిట్ చేశాడు. ఈ సినిమా మూలం 'కాక్రోచ్ '(బొద్దింక) అనే ఆంగ్ల సినిమా.. విదేశీ కథలను దేశవాళీకథలుగా మార్చి ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా చేయడంలోనే రాజమౌళి ప్రతిభ దాగిఉంది. రూ.1500 కోట్లకు పైగా వసూలు చేసిన బాహుబలి సినిమా ఏనుగుమీది ప్రభాస్ పోస్టర్ ఒక థాయ్ సినిమా ఓగ్ బోయిక్ 2 లోనిది కాగా, పిల్లవాడిని నీటిపైన చేత్తో తీసుకెళుతున్న పోస్టర్ "సైమన్ బిర్చ్" అనే ఆంగ్ల






సినిమాలోది.

ఈ సినిమాలో తారాగణం కూడా మొదట అనుకున్నది వేరు తర్వాత వారు తీసుకున్నది వేరు శివగామి పాత్రకు మొదట శ్రీదేవిని తీసుకుందామని రాజమౌళి ఎంతో ప్రయత్నం చేశారు. అంతేకాదు, రాఘువేంద్రరావును కూడా ప్రయోగించారు. అయితే ప్రభాస్ అంత పెద్ద వయస్సున్న హీరోకి తల్లిగా నటించడానికి ఆమె ఒప్పుకోలేదు. ఆతర్వాత రమ్యకృష్టను తీసుకున్నారు. ఈమె పూర్తిస్థాయిలో పాత్రకు న్యాయం చేశారని చెప్పక తప్పదు. కట్టప్ప పాత్రకు మళయాళ నటుడు మోహన్‌లాల్‌ను కోరగా, ఏడాదికి మూడునాలుగు సినిమాలు చేసుకునే వీలుందని, ఒక్క సినిమాకోసం మూడేళ్ల సమయం కేటాయించలేనన్నారు. దాంతో ఆ పాత్రకు సత్యరాజ్‌ను తీసుకున్నారు. అవంతిక కోసం హిందీనటి, అనిల్ కపూర్ కుమార్తె సోనమ్‌కపూర్‌ను సంప్రదించగా,అదే సమాధానం మూడేళ్లు కేటాయించలేనని, దీంతో ఆపాత్రకు తమన్నాను తీసుకున్నారు. హీరోయిన్ దేవసేన పాత్రకు ముందు తీసుకోవాలని దర్శకుడు నిర్ణయించుకుంది నయనతారను అయితే మూడేళ్లు డేట్లు ఇవ్వలేక పోవడంతో ఆ పాత్ర అనుష్కను వరించింది. హీరో మహేంద్రబాహుబలికి గట్టి పోటీ ఇచ్చిన భల్లాల దేవుడికి మొదట అనుకున్నది వివేక్ ఒబెరాయ్ (రక్తచరిత్ర హీరో)ఆయన ఈ సినిమా చేయడానికి ఇష్టంతో ముందుకొచ్చినా, డేట్లు ఖాళీ లేనందున చేయలేకపోయాడు. దర్శకుడు, నటీనటుల ఐదేళ్ల కష్టం ...ఈ సినిమా విజయం

ఇంతకీ బాహుబలికి ఎంత ఖర్చుపెట్టారో తెలుసా ? రూ.450 కోట్లు..నిర్మాతలుగా శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, రాఘవేంద్రరావులు ఉన్నప్పటికీ నిర్మాతలు సొంత డబ్బులు పెట్టరు. వారంతా ఫైనాన్షియర్ల దగ్గరే డబ్బులు వడ్డీకి తెస్తారు. అలా బాహుబలి -1కి రూ. 100 కోట్లలో 25 కోట్ల రూపాయలు మాత్రం శోభు పెడితే మిగతాదంతా ఈనాడు రామోజీరావు రెండురూపాయల వడ్డీకి ఇచ్చారని సినీవర్గాలు చెబుతున్నాయి. బాహుబలి కంక్లూజన్‌కు రూపాయిన్నర వడ్డీకి మాటీవీ అధినేత,మ్యాటిక్స్ ప్రసాద్ ఇచ్చారని చెబుతున్నారు.

దేశం అధిరిపోయే కలెక్షన్లు ఇచ్చిన సినిమా చేసిన ప్రభాస్ మాత్రం ఇకపై లక్ష కోట్లిచ్చినా ఇలాంటి సినిమా చేయనని (కనీసం నాలుగేళ్లవరకు) అంటున్నారు. సినిమాలంటే (అమిర్, షారుఖ్, సల్మాన్‌ఖాన్‌లు)ఖాన్‌ల త్రయానిదే ... వారి సినిమాలు దేశవ్యాప్తంగా ప్రదర్శించడంతో కనీసం రూ.300-400కోట్ల కలెక్షన్ ఉంటుంది. ఒక ప్రాంతీయ సినిమా వారి రికార్డులను బద్దలు చేయడమే కాకుండా, ముంబైలోకూడా

భారీ అభిమానులను సంపాదించుకున్నారు రాజమౌళి, ప్రభాస్‌లు. అయితే మళ్లీ బాలీవుడ్ ప్రాభవాన్ని నిలుపుతానని, తన రాబోయే సినిమా "థగ్స్ ఆఫ్ హిందూస్తాన్ "బాహుబలి రికార్డులను బద్దలుకొడుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు అమిర్‌ఖాన్...

- బోస్









Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18